ఈనాడు
అమరావతి
శుక్రవారం 30 జూన్ 2017 20 పేజీలు



# నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

**తేలప్రోలు (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే :** సాంకేతిక, సామాజిక రంగాల్లో రోజురోజుకీ వస్తున్న మార్పుల దృష్ట్యా అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని శిక్షకురాలు వి.వాసంతి సూచించారు. గురువారం ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపక బృందానికి శిక్షణ ఇచ్చారు. వారం రోజులపాటు ఈ శిబిరం కొనసాగనుంది. ఆంగ్లబోధన, సాంకేతికాంశాల బోధనలో ఆంగ్లం పాత్ర, విద్యార్థుల్లో భావప్రసార నైపుణ్యాల మెరుగుదలకు తరగతి గదిలో అనుసరించాల్సిన పద్ధతులు తదితర అంశాలపై ప్రదర్శన-ఆచరణ పద్ధతిలో శిక్షణనిస్తున్నారు. కళాశాల అధ్యాపకురాలు ఎం.రేవతీదేవి శిక్షణాకార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. కళాశాల డైరెక్టరు డా.కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ డా.జీవీయస్కేవీ ప్రసాద్ కార్యక్రమానికి మార్గదర్శనం చేస్తున్నారు.

